క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మూసాపేట: హబీబ్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ భీమ లింగప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు హబీబ్‌నగర్, పవర్‌నగర్ పార్కు, ప్రగతి నగర్, వసుంధర ఆసుపత్రి ప్రాంతాలు. అలాగే మ ధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కూకట్‌పల్లి వై జంక్షన్, మూసాపేట బస్టాప్, పవర్‌నగర్ వార్డు కార్యాలయం, శివశక్తి నగర్, టి. అంజయ్యనగర్, కియా సర్వీస్ సెంటర్, ఆంజనేయనగర్, జనతానగర్, మూసాపేట, ఇంద్రానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నేడు వైఎస్సార్ జయంతి వేడుకలు

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు దేవిరెడ్డి మనోహర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందని వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అల్పాహారం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వాసుపత్రి వద్ద..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్ ప్రభుత్వాసుపత్రి వద్ద ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి, రంగారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ప్రజావాణిలో 24 ఫిర్యాదులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అధ్యక్షతన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఇందులో టౌన్ ప్లానింగ్ 10, ఇంజినీరింగ్ 8, హెల్త్ అండ్ శానిటేషన్ 2, ట్యాక్సేషన్ 2, ఎలక్ట్రికల్ 2 మొత్తం 24 ఫిర్యాదుల వచ్చాయని ఆయన తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

నాలా పనుల పరిశీలన



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ రామారావునగర్‌లో నాలా పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో మంజూరు చేసిన రూ. 1.60 లక్షల నిధులతో రిటైనింగ్ సైడ్ వాల్స్, శ్లాబ్ పనులు చేపట్టామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆమె వెంట బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య, ఆవుల సంజీవ, సాంబశివ, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే బస్తీల పర్యటన



బాలానగర్: సమస్యలు తెలుసుకునేందుకు బస్తీ పర్యటిస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్ బస్తీల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సంబంధించి పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి


మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


మాట్లాడుతున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి: మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేందుకే పావలా వడ్డీ రుణాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మహిళా శక్తి వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మహిళా సమాఖ్య సభ్యులు, సీఓలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు బ్యాంకులు ద్వారా తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం ఎలా అందుతుందో వివరించాలన్నారు. నియోజకవర్గంలో చాలామంది మహిళలకు శిక్షణ అందించి వారికి కుట్టు మిషన్లను అందించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, సబిహా బేగం, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలతో ఎమ్మెల్యే సమావేశం..

ఆల్విన్‌కాలనీ: మహిళా శక్తి వేడుకల్లో భాగంగా పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన కార్యాలయంలో కూకట్‌పల్లి పట్టణ మహిళా సమాఖ్య పరిధిలోని కూకట్‌పల్లి, హైదర్‌నగర్, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులు, డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్‌తో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు మహిళా సంఘాలకు రూ. 2.80 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు మంజూరయ్యాయన్నారు. మహిళా శక్తి స్కీమ్ కింద మహిళలు పెట్రోల్ బంక్, ఎలక్ట్రికల్ బస్, సోలార్ యూనిట్లు, కిచెన్, క్యాటరింగ్ వంటి వాటిలో లబ్ధి పొందవచ్చన్నారు. గ్రూప్ సభ్యులకు రూ. లక్ష నుంచి రూ. 20 లక్షల వరకు రుణ సదుపాయం ఉంటుందని, 18–60 ఏళ్లలోపు మహిళలు గ్రూపుల్లో చేరవచ్చన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, సీఓలు పాపయ్యగౌడ్, ముస్తఫా, సుజాత, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


పోస్టర్ విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆటోడ్రైవర్లు

కూకట్‌పల్లి: ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎం శంకర్ పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి రామాలయం కమాన్ వద్ద శ్రీమాతా ఆటో స్టాండ్ వద్ద సమ్మె పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రాములు, అర్జున్, ధర్మారావు మాట్లాడుతూ.. రవాణా రంగం కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కంపెనీలు ఊబర్, ర్యాపిడో యాప్‌లను నియంత్రించి కేరళ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా రైడర్ యాప్ తరహాలు దేశవ్యాప్తంగా ప్రభుత్వ యాప్‌ను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, భాస్కర్, యాకయ్య, ముఖ లింగం, గోపి, శ్రీను, యాకూబ్, నరేశ్, శివ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి


జీఓ కాపీలను దహనం చేస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: కార్మికులకు 10 గంటల పని విధానం జీఓ నంబర్ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో కైత్లాపూర్‌లోని డంపింగ్ యార్డు వద్ద సోమవారం జీఓ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పి ప్రజలు, కార్మిక వర్గాన్ని, యాజమాన్యాల దగ్గర బానిసలుగా ఉండే జీఓలను తీసుకువస్తూ ప్రజాపాలన అనడం సమంజసం కాదన్నారు. వెంటనే జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎం గిరి, శివాజీ, మహ్మద్, సోమయ్య, అఖిల్, ప్రవీణ, రాఘవేంద్ర, మల్లేశ్, నరేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి


రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బాలానగర్: ఇంజినీరింగ్ కాలేజీల్లో అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్‌యూఐ నాయకుడు రాకేశ్, నాయకులు సన్నీ ఇమాన్యుయల్, సలీమ్ జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక ఫీజుల తగ్గింపుతో పాటు విద్యార్థుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయక్, రాంచరణ్, సలీం, అరవింద్, పవన్, శివ, అభిషేక్, సృజన్, చరిత్, చేతన్, సిద్ధార్థ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ పై నుంచి పడి వ్యక్తి మృతి

బాలానగర్: బిల్డింగ్ పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డినగర్‌లో నిర్మిస్తున్న బిల్డింగ్‌లో రాజ్‌కుమార్ (43) అనే వ్యక్తి మేస్త్రి పని చేస్తున్నాడు. సోమవారం రెండో అంతస్తులో సెంట్రింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

12న సిల్వర్ జూబ్లీ వేడుకలు


వీసీ ప్రొఫెసర్ కిషన్ రెడ్డి తదితరులు

బాలానగర్: జేఎన్‌టీయూ పరిధిలోని హైదరాబాద్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్, ప్రింటింగ్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 1996–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఈనెల 12న నిర్వహించనున్నారు. ఈ మేరకు వీసీ ప్రొఫెసర్ కిషన్ రెడ్డి, తదితరులు సోమవారం చర్చించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సివిల్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్‌లో ఉంటుందని ముఖ్య అతిథిగా ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వరరావు, పాలమూరు ఉపకులపతి డా. జీఎన్ శ్రీనివాస్, అల్యూమ్నీ వ్యవహారాల డైరెక్టర్ డా. పి. భ్రమర, జేఎన్‌టీయూసీ ప్రిన్సిపాల్ డా. జీ.వి. నరసింహారెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డా. ఎం. జనార్దన్ పాల్గొన్నారు.

తక్కువ సమయంలోనే హనుమాన్ చాలీసా పఠనం


చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లిలోని పాపిరెడ్డినగర్ కాలనీకి చెందిన డాక్టర్ సుజిత్ మోహన్, శ్రీదివ్య దంపతుల కుమార్తె దృశ్య మీనన్(8) కుమారుడు ధృవీత్ మీనన్ (6) హనుమాన్ చాలీసాను అత్యంత వేగంగా పారాయణం చేసి ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, యంగ్ అచీవర్స్ విభాగంలో అంతర్జాతీయ కిడ్స్ ఐకాన్ అవార్డు 2025 సాధించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం చిన్నారులను శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, అనిల్, తిరుపతి, కుమార్, శ్రీకాంత్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

టీబీ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి


కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్లు

మోతీనగర్: టీబీ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని పర్వత్‌నగర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య అధికారి డాక్టర్ శాలిని పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 'టీబీ ముక్తి అభియాన్' లో భాగంగా సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు 145 మందికి టీబీ స్క్రీనింగ్ చేశామన్నారు. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, తెమడ వచ్చినా, శ్వాస తీసుకున్నప్పుడు, దగ్గుతున్నప్పుడు ఛాతీ నొప్పి బరువుగా ఉండడం, అలసట, బలహీనత ద్వారా జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మోతీనగర్: బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీ కమిటీల అధ్యక్షులు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, నూతన కమిటీ హాల్ నిర్మించాలని, బోర్‌వెల్ వేసి నీటి సమస్యను పరిష్కరించాలని, అలాగే శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్, నాయకులు వెంకటరామిరెడ్డి, మోహన్ గౌడ్, శర్మ, శ్రావణ్, అంకిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్‌లో మొహర్రం



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పండిట్ నెహ్రూనగర్‌లో మొహర్రం వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్పొరేటర్ సబిహా బేగం పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చాంద్ సాబ్, షేక్ సుభాన్, అబ్దుల్ హమీద్, షేక్ రఫీక్, లియాఖత్ ఆలి, కైసర్, జలీల్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

కూకట్‌పల్లి: రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రసాద్, కొండలరావు, కిశోర్, శ్రీధర్, సూర్యనారాయణ, తదితరులు పాలొన్నారు. అలాగే పలువురు ఎస్ఐలను సన్మానించారు.

సెప్టెంబర్‌లో భాగ్యనగర్ 'టీఎన్జీఓస్' వేడుకలు

రాయదుర్గం: భాగ్యనగర్ టీఎన్జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సభ్యులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామని టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ మారం జగదీష్ స్పష్టం చేశారు. సోమవారం భాగ్యనగర్ టీఎన్జీఓస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం టీఎన్జీఓస్ కాలనీలోని సొసైటీ ప్రాంగణంలో అధ్యక్షుడు ఎం సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 3,4 తేదీలలో ఎల్‌బీ స్టేడియంలో టీఎన్జీఓస్ 80 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించాలని తలపెట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, కస్తూరి వెంకట్, సత్యనారాయణ, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి జి మల్లారెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినతి


సీఐ వెంకట సుబ్బారావుతో కాలనీవాసులు

ఆల్విన్‌కాలనీ: భాగ్యనగర్ కాలనీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీవాసులు కూకట్‌పల్లి సీఐ వెంకటసుబ్బారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లకిరువైపులా వాణిజ్య సముదాయాల ఎదుట తోపుడు బండు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు , ఇతర వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్, ఫైర్ సిబ్బంది కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కాలనీలో పర్యటించి అక్రమ పార్కింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


హస్మత్‌పేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్, నాయకులు


అంజయ్యనగర్ చౌరస్తాలో టీపీసీసీ కార్యదర్శి యాదగిరి, నాయకులు


జేఎన్‌టీయూలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని డివిజన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మంద మధుకర్, బ్యాగరి నరసింహ, తాండ్ర రంజిత్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో హస్మత్‌పేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగ హక్కుల కోసం 30 ఏళ్ల పాటు పోరాడి సాధించడమే కాకుండా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ మాదిగ గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం నర్సింగ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, మక్కాల అశోక్, సింగారం శ్రీనివాస్ మాదిగ, తాండ్ర భాస్కర్, మోషే, విష్ణు, అనిల్, గోవర్ధన్, సోను తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యనగర్‌లో..

అంజయ్యనగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జునయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్‌ను కట్ చేసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కనకరాజు యాదవ్, షాయిన్‌షా, భూమేశ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో..

కూకట్‌పల్లి: బాలానగర్ మండలంలోని ఇందిరానగర్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మందకృష్ణ బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మునిరాతి అరుణ్‌కుమార్ మాదిగ హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు రాసమల్ల యాదగిరి మాదిగ, ముత్యపాగ శ్రీనివాస్ మాదిగ, సన్నీ మాదిగ, సాయి మాదిగ, శశికుమార్ మాదిగ, కురమయ్య మాదిగ, రాజు మాదిగ, మధుమాదిగ, దగ్గుపాటి వెంకటేశ్ మాదిగ పాల్గొన్నారు.


ఇందిరానగర్‌లో నాయకులు..

జేఎన్‌టీయూలో..

బాలానగర్: జేఎన్‌టీయూ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాదిగ అధ్యాపకులు, విద్యార్థులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ మాధవీకుమారి, ప్రొఫెసర్ జే. వెంకటేశం, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్, డాక్టర్ బొట్ల భిక్షపతి, నాన్ టీచింగ్ స్టాఫ్ అంకయ్య, జగదీశ్, విద్యార్థులు సందీప్, ఆదిమల్ల పవన్ కుమార్, కే. సన్నీ, ఇమ్మానుయేల్, లోకేష్, ఈశ్వర్, రాజలింగం, రోహిత్, బెనర్జీ, శ్రీకాంత్, అరవింద్, ప్రదీప్, సురేందర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను కలిసిన నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ఆయన నివాసంలో మేడ్చల్–మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ నాయకులు మక్కాల నర్సింగ్‌రావు, జగదీశ్ బాబు, వేణుగోపాల్‌రెడ్డి, సత్యమూర్తి, గణేశ్ గుప్తా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కారించారు.


మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు